# టూరిజం అభివృద్ధిపై సమగ్ర నివేదికలు సమర్పించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా పర్యటక అభివృద్ధిమండలి

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 25 | మార్చి | 2026 ◆ పేజీలు : 10


2 లో..

## ధర్మసాగర్‌లో....

# 'నో గ్యాస్'...

### వినియోగదారుల ఆందోళన

- వారం దాటినా సిలిండర్లు రాని పరిస్థితి
- దేశమంతా ఇదే పరిస్థితి" అంటూ యాజమాన్యం పట్టింపులేని సమాధానం
- డెలివరీ బాయ్స్ చేతివాటం అదనపు వసూళ్లు
- పట్టించుకోని యాజమాన్యం, సంబంధిత అధికారులు

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో వంట గ్యాస్ కొరత సామాన్యులను ఇబ్బందులు గురిచేస్తుంది. ఏకంగా గ్యాస్ సిలిండర్ స్టాక్ లేదు అని చెప్పడంతో వినియోగదారులు కలవరపడుతున్నారు.

● ధర్మసాగర్, ప్రజాజ్యోతి



# పక్కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (ప్రజాజ్యోతి ):** రబీ సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కో-ఆపరేటివ్, తదితర శాఖల అధికారులతో మంగళవారం అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మినీ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు. అన్ని కేంద్రాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్రాలకు ఏ రోజు వచ్చే ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగి. ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వారి ధాన్యాన్ని ఏ రోజు తీసుకురావాలో వ్యవసాయ అధికారులు తప్పకుండా టోకెన్ ల ద్వారా తెలియజేయాలన్నారు. టార్పాలిన్లు, ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్ లు,

మిగతా 2 లో...

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలన
- మధ్యాహ్న భోజన నాణ్యతపై శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (ప్రజాజ్యోతి ):** విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం, జిల్లాలోని

మిగతా 2 లో...

# జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ మార్చి 24 (ప్రజాజ్యోతి)** జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జన గణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు

మిగతా 2 లో...

## పక్కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాల చే ఆకస్మిక తనిఖీ లు చేపించి కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, డీఎం సీఎస్ హతీరాం, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం అభివృద్ధిపై సమగ్ర నివేదికలు సమర్పించాలి



(మొదటి పేజీ తరువాయి...)

సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..టూరిజం మాస్టర్ ప్లాన్ లో భాగంగా , జిల్లాలోని అన్ని చారిత్రక దేవాలయాలను,పురావస్తు కట్టడాలను,ప్రకృతి అందాలకుకొలువైన ఏటూరు నాగారం,తాడ్వాయి,ప్రపంచ ప్రఖ్యాత గాంచిన రామప్ప ఆలయం,మేడారం,గోదావరి నదీ తీరం,జల విహారాలు, తరితరప్రాంతంలో పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, టూరిజం మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్,ప్రొఫెసర్ పాండు రంగారావు,కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

దేవరుప్పుల మండలంలోని పెద్దమడ్డూర్ పరిధిలో గల జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు పై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటర్వెల్ సమయంలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి రాగి జావ ఎలా ఉంది అని అడిగారు. అందుకు గాను బాగుంది అని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని తరగతి గదులను పర్యవేక్షించి, బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాసన స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించు కోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ధర్మసాగర్‌లో.... 'నో గ్యాస్'...

- వారం దాటినా సిలిండర్లు రాని పరిస్థితి
- దేశమంతా ఇదే పరిస్థితి" అంటూ యాజమాన్యం పట్టింపులేని సమాధానం
- డెలివరీ బాయ్స్ చేతివాటం అదనపు వసూళ్లు
- పట్టించుకోని యాజమాన్యం, సంబంధిత అధికారులు

## వినియోగదారుల ఆందోళన

**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో వంట గ్యాస్ కొరత సామాన్యులను ఇబ్బందులు గురిచేస్తుంది. ఏకంగా గ్యాస్ సిలిండర్ స్టాక్ లేదు అని చెప్పడంతో వినియోగదారులు కలవరపడుతున్నారు.**

● ధర్మసాగర్, ప్రజాజ్యోతి

**వారం దాటినా సిలిండర్లు రాని పరిస్థితి**

మండలంలో వంట గ్యాస్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. మండలంలోని రచన ఇండేన్ గ్యాస్ కంపెనీలో గ్యాస్ స్టాక్ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుక్ చేసుకుని వారం రోజులు దాటినా సిలిండర్లు డెలివరీ కావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"దేశమంతా ఇదే పరిస్థితి" అంటూ యాజమాన్యం సమాధానం**

ఈ సమస్యపై గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే, దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, పది రోజులు వేచి చూడాల్సిందేనని సమాధానం ఇస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. అయితే ఈ సమాధానం వారిని మరింత ఆగ్రహానికి గురి చేస్తోంది. జిల్లా కలెక్టర్ గ్యాస్ కొరత లేదని చెప్తున్నారుగా అని ప్రశ్నిస్తే ఏమో మా దగ్గర మాత్రం గ్యాస్ లేదంటూ అక్కడికే వెళ్లి అడగండి అనే రీతిలో సమాధానం చెబుతున్నారు.




**డెలివరీ మెసేజ్ వచ్చినా గ్యాస్ లేదు**

కొంతమందికి గ్యాస్ డెలివరీకి సంబంధించిన మెసేజ్‌లు వచ్చినప్పటికీ, ఏజెన్సీ వద్ద స్టాక్ లేదని చెబుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెసేజ్ వచ్చిన 3రోజుల తర్వాత కూడా సిలిండర్ ఇవ్వకపోవడం వినియోగదారుల్లో అనుమానాలకు తావిస్తోంది.

**డెలివరీ బాయ్స్ చేతివాటం... అదనపు వసూళ్లు**

గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఒక్కో సిలిండర్‌కు రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. డబ్బులు ఇవ్వనివారిపై డెలివరీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డెలివరీ సిబ్బంది అవినీతి, అదనపు వసూళ్లపై పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ యాజమాన్యం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదనపు వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ఇంకెన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులు

**శాయంపేట మార్చి 24 ప్రజా జ్యోతి:** అసెంబ్లీ ముట్టడిలో భాగంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్మల శివ ను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలం లో 15 సార్లు అరెస్ట్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు ఓవైపు అక్రమ అరెస్టులు మరోవైపా ప్రశ్నిస్తే కేసులు పెడుతారా అని ప్రశ్నించారు.6 గ్యారెంటీలపై కేటీఆర్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లును ఆమోదించి ప్రజా పాలన కొనసాగించాలి అన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటించాలి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి అన్నారు. ఇంత భయం ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చినోళ్ళకు కనీస గౌరవం లేకుండా పోతుందని తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలు గౌరవ వేతనం ఇట్టి స్థలం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. 420 హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రెండున్నర సంవత్సరాలు అవుతున్న కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా బిఆర్ఎస్వి నాయకులను తెలంగాణ ఉద్యమకారులను అక్రమ అరెస్టులు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన బిల్లు ఏ వర్గానికి కూడా సరైన న్యాయం చేస్తా లేదని కేటీఆర్ ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లు ఆమోదించి ఆరు గ్యారెంటీ లపై ప్రజా పాలన చేయాలని డిమాండ్ చేశారు.



# కిట్స్ వరంగల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

**హసన్‌పర్తి,మార్చి-24(ప్రజాజ్యోతి):** వరంగల్‌లోని కాకతీయ సాంకేతిక విద్యాసంస్థలో ముప్పై ఏడవ వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి తెలిపారు. ప్రముఖ మాజీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పి. మనోజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు క్రీడల్లో గెలుపు–ఓటములు సహజమని, పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడలు ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు, పతకాలు ప్రదానం చేశారు. మొత్తం నలభైకి పైగా క్రీడా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సామర్థ్యాలు, నాయకత్వ గుణాలు పెరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**నేడు రక్తదాన శిబిరం:**

కళాశాలలోని సేవా సంఘం ఆధ్వర్యంలో మార్చి 25న మహా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## మహా గిరిప్రదక్షిణకు సిద్ధమైన సిద్దేశ్వర స్వామి దేవాలయం

- భక్తులకు ఆహ్వానం



**హనుమకొండ మార్చి 24 (ప్రజా జ్యోతి)**హనుమకొండ లో స్థానికంగా ప్రసిద్ధిగాంచిన సిద్దేశ్వర స్వామి దేవాలయంలో భక్తి పరవశ వాతావరణంలో తొలిసారిగా మహా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం మార్చి 26న జరగనుండగా, గ్రామస్తులు మరియు శివభక్తులలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గిరిప్రదక్షిణ చేయడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతాయని తెలిపారు. సిద్దేశ్వర స్వామి ఆశీస్సులతో జీవితంలో సుఖశాంతులు చేకూరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.మహా గిరిప్రదక్షిణ కార్యక్రమం ఉద యం పూజలతో ప్రారంభమై, ప్రత్యేక అర్చనలు, భజనలు, హరినామ సంకీర్తనలు నిర్వహించబడతాయి. అనంతరం భక్తులు గిరి చుట్టూ ప్రదక్షిణ చేసి త మ భక్తిని చాటుకోనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రా మంలోని యువకులు, పెద్దలు, మహిళలు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నా రు. భక్తులకు అవసరమైన తాగునీరు, ప్రసాదం, విశ్రాంతి సదుపాయ చేకూర్చారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ ఆఫీస్ ముట్టడి
- ఆశాలకు అండగా ఉంట
- మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట మార్చి 24 (ప్రజా జ్యోతి )**నర్సంపేట ఆశ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం (బి ఆర్ టి యు అనుబంధ) సంఘం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాలువల లలిత ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది.ధర్నా లో మద్దతుగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కూర్చోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని ,ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఆ దిశగా చర్యలు లేవని మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశా వర్కర్లకు ఒక రూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మహిళలు ఉన్న ఆశ ఆడబిడ్డలు రోడ్లమీదకి వస్తున్న వారికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వివేకణాలు పెండింగ్లో ఉంటే వారి కుటుంబాల జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి ,వరంగల్ బిఆర్టియు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నాయకులు మహేశ్వరి సంధ్య లత అనిత సాలమ్మ వసుమతి మంజుల సునీత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి పరిధిలో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

- వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరాలి
- సీఐ చేరాలు




**హసన్‌పర్తి,మార్చి-24(ప్రజాజ్యోతి ):**హసన్‌పర్తి మండల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, అధికారుల పర్యవేక్షణలో మొత్తం పన్నెండు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ప్రమాదాలు అధికంగా సంభవిస్తున్న హనుమకొండ నుంచి కరీంనగర్ దారి వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఎనిమిది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయగా, హనుమకొండ నుంచి అంబాల వైపు వెళ్లే మార్గంలో రెండు, వంగపాడు సమీప ఓఆర్ఆర్ మార్గంలో మరో రెండు బోర్డులు ఏర్పాటు చేశారు.ఈ బోర్డుల ప్రధాన ఉద్దేశం వాహనదారులు ముందస్తుగా అప్రమత్తమై నెమ్మదిగా ప్రయాణించడం, తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవడం అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరాలు, ఎస్సై దేవేందర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## దుర్గంధంతో స్వాగతం పలుకుతున్న డంపింగ్ యార్డ్

- రహదారి పై వ్యర్ధ పదార్థాలు చెత్త



**నర్సంపేట మార్చి 24 (ప్రజా జ్యోతి )** నర్సంపేట నుండి పా కాల కొత్త గూడెం వైపు వెళ్లే ర హదారి పక్కన గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ శాఖ, డంపింగ్ యార్డ్ నిర్వహిస్తున్నారు. మున్సిపల్ శాఖ వారు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో పోస్తున్నారు.డంపింగ్ యార్డ్ రిండి రహదారి పైకి వస్తున్న చెత్త,వ్యర్థ పదార్థాలు, రహదారిపై వెళ్లే ప్రయాణికులకు నర్సంపేటకు వచ్చే ప్రయాణికులకు దుర్గంధంతో స్వాగతం పలుకుతుంది, వ్యర్థ పదార్థాలు తినేటందుకు కుక్కలు, గుంపు లు గుంపులుగా ఉండి ప్రయాణికులకు ఇబ్బంది కలగజేస్తున్నాయి. దుర్గంధం భరించలేక నానా ఇబ్బందులు పడుతున్న రహదారిపై వెళ్లే ప్రయాణికులు ఈ దుర్వాసనతో అనారోగ్యాలకు పాల్పడే అవకాశం ఉందని పట్టణవాసులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇదేనా ప్రజా పాలనలో పరిశుభ్రత అంటే, ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ శాఖ వారు స్పం దించి డంపింగ్ యార్డును వేరే ప్రదేశానికి తరలించాలని ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## ఏడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- శరవేగంగా కొనసాగుతున్న ఏర్పాట్లు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (ప్రజా జ్యోతి ):**వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలు ఈనెల 29న జరుగనున్నవి. ఏడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సంఘం కమిటీ సభ్యులు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో సమావేశమై సమీక్షించారు. కార్యక్రమం కోసం కళాశాలలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల అక్షయ్ కుమార్, ఆనంద్ కుమార్, సతీష్‌రెడ్డి, టీఎన్ స్వామి, ప్రకాష్, సుధాకర్ రావు, నరేందర్ రెడ్డి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, జయశ్రీ, మహేందర్, సురేందర్, కుమార్, రాజ్ కుమార్, శశి, పూర్ణచందర్, సురేందర్ రెడ్డి, వివేక్ వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం 71వ మహాసభ



**ఎల్కతుర్తి మార్చ్ 24 (ప్రజా జ్యోతి )**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో మంగళవారం ది విశాల సహకార సంఘం 71 వ మహా జనసభ జరిగిం ది. ఈ సమావేశంలో ముందుగా సహకార సంఘాన్ని 1957వ సంవత్సరం స్థాపించిన కీర్తి శేషులు పొలసాని నరసింహారావు చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, స్పెషల్ ఆఫీసర్ అబ్జాలుద్దీన్ మరియు విశాల సహకార సంఘం మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సహకార సంఘం ఈ సంవత్సరం కోటి రూపాయల లాభంతో ఏ గ్రేట్ సంఘంగా అభివృద్ధి చెందిన ది విశాల సహకార సంఘం అందరి సహకారంతో ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు.

## శ్రీరామనవమి ప్రయుక్త తీరు కళ్యాణ మహోత్సవముల కు 21,000 విరాళం

- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 24 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం అరే గూడెం గ్రామంలో ఇటీవల పర్యటనలో భాగంగా స్థానిక ఉత్సవ కమిటీ వారి విన్నపం మేరకు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మరియు శ్రీరామనవమి ప్రయుక్త తీరుకళ్యాణ మహోత్సవములు 2026 కార్యక్రమ నిర్వహానకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు21,000 రూపాయలు విరాళం ఇచ్చిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను మంగళవారం ఉత్సవ కమిటీకి అందించిన రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, వంగళ నర్సయ్య,చిట్యాల వెంకన్న, తోట నర్సింగం, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక సర్పంచ్ బల్లకారి యాకయ్య, ఉప సర్పంచ్ కంటరి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల నర్సింహా, వార్డ్ నెంబర్ లు యర కుమారస్వామి, వాడికిలా లక్ష్మయ పార్టీ ముఖ్య నాయకులు ఎంగిలి అనిల్, ముస్కు మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి రాజు, సాంబరాజు,వాడికేలా మహేందర్,పోరండ్ల బిక్షపతి, కడుదుల సంపత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన తెలిపిన బి ఆర్ఎస్ కౌన్సిలర్లు



**నర్సంపేట మార్చి 28 (ప్రజా జ్యోతి )**నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సంబంధించిన వార్డుల్లో ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదంటూ మున్సిపల్ కార్యాలయం ముందు శాంతి యుతంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు.ప్రజా సమస్యలపై గళమెత్తిన 9 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి,15 వ వార్డు కౌన్సిలర్ బూసా శిరీష – రాజు,16 వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్, 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి దొమ్మటి రమ్య – సంతోష్, 21 వ వార్డు శివరాత్రి స్వామి, 26 వ వార్డు కౌన్సిలర్ శ్రీ మండల శ్రీదేవి శ్రీనివాస్లు,ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రధానంగా పారిశుద్ధ పనులు జరగక వార్డుల ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు సైడ్ కాలువలు తీయకపోవడంతో దోమలు విపరీతంగా వస్తున్నాయి. కాలువలు తీసిన దానిని లిఫ్ట్ చేయకపోవడంతో వాడ మీద వాసన వస్తుంది. నల్ల నీళ్లు వదలకపోవడం వదిలిన లీకేజీలు ఎక్కువ ఉండడం లీకేజీల వలన అసలు గృహంలో ఇప్పటికి నీళ్లు రాకపోవడం తక్కువ సమయం వదలడం వీటితో వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్న కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే సమస్యను తీరుస్తానని చెప్పడం వరకే .. కానీ పనుల్లో ఇలాంటి మార్పు లేదు.వార్డులో జరిగే అభివృద్ధి పనులు కనీసం కౌన్సిలర్ కి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదు ప్రోటోకాల్ పాటించడం లేదు దీనిపై మున్సిపల్ కమిషనర్ను వివరణ అడగాక అసలు తనకు తెలియదని చెప్పడం విడ్డూరం,ఇప్పుడే ఈ విధంగా ఉంటే వచ్చే వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు వార్డులకు కలిపి ఒక జవాన్ కు ఇంతమంది వర్కర్స్ అని అలాట్ చేయడం జరిగింది కానీ అసలు ఆ వర్కర్లు పనికి వస్తున్నారా రావడం లేదా అని చూడడం లేదు మరియు BRS కౌన్సిలర్స్ వార్డులపై వివక్ష చూపెడుతూ వర్కర్స్ ను తక్కువగా పంపిస్తున్నారు దానిపై కమిషనర్ దృష్టి పెట్టడం లేదు.ఇప్పటికైనా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి కౌన్సిలర్ల సలహాతో వార్డులలో శానిటైజేషన్ నీటి సమస్య ను తీర్చాలని కోరుతున్న కౌన్సిలర్స్.

# అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు

- ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ
- ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్ సిటీ, మార్చి 24 (ప్రజాజ్యోతి):** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశాయిపేట సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ "అవును.. మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చును" కు అనుగుణంగా ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి అయినప్పటికీ, సమయానికి గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన పరీక్షలు నిర్వహించి, బాధితులకు సమయానికి చికిత్స అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. అలాగే పోషణ అభియాన్ కింద టిబి రోగులకు అందాల్సిన ఆర్థిక సహాయం, పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 1263 టిబి కేసులు నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరం ఇప్పటివరకు 298 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల కేసులు తగ్గుముఖం పడుతున్నాయని, ఇదే విధంగా కృషి కొనసాగిస్తే జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత రాజు, సురేష్ జోషి, బస్వరాజ్ కుమారస్వామి, వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, టిబి నియంత్రణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**వరంగల్ సిటీ, మార్చి 24(ప్రజాజ్యోతి):**నగరంలోని చింతల్ అబ్బనికుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్‌లో మాదకద్రవ్యాల వినియోగం, మానవ మరియు బాలల అక్రమ రవాణా నిర్మూలనతో పాటు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, గుట్కా, సిగరెట్లు, తంబాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. సుజాత మాట్లాడుతూ మహిళలు, బాలికలపై వేధింపుల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి సమస్య వచ్చినా షీ టీమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజీలు, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలపై 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు.అలాగే మానవ అక్రమ రవాణా పేరుతో విదేశాల్లో ఉద్యోగాల మోసాలకు గురవుతున్న ఘటనలను వివరించి, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై టి. యాదగిరి, భరోసా సెంటర్ సిబ్బంది రజిత, అనూష, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధులు కల్పన, పోలీస్ సిబ్బంది కిషోర్ కుమార్, వంశీకృష్ణ, హుస్సేన్ ఖాన్, శ్రీనివాస్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉత్తం చటర్జీ, ప్రసన్న, అన్వర్, ప్రవీణ్ కుమార్, అశోక్, మురళీ మనోహర్ మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధి పనులు వేగవంతం

- మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి.



**వర్ధన్నపేట మార్చి 24, ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలోని రామాలయం దేవాలయంలో ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఫ్లోరింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో చేపట్టారు.శ్రీరామనవమి పండుగను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, చైర్మన్ సారంగపాణి స్వయంగా పనులను దగ్గరుండి పరిశీలిస్తున్నారు. ఉదయం నుండి తీరికలేకుండా ఆలయ పనుల్లో నిమగ్నమై, సంబంధిత అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ రామ, శ్రీ ఆంజనేయ భక్తులతో పాటు ఆరెల్లి నాగరాజు కూడా చైర్మన్‌తో కలిసి పనులను పర్యవేక్షించారు. మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని స్థానికులు తెలిపారు. రామాలయం అభివృద్ధిపై ఇంతగా దృష్టి సారించడం ఇదే మొదటిసారి అని భక్తులు అభినందిస్తున్నారు.మొత్తంగా, చైర్మన్ పాలకుర్తి సారంగపాణి గారి కృషితో రామాలయం అభివృద్ధి పనులు భక్తుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి.

## కుల బహిష్కరణ, డబ్బు వసూళ్లు.. ఐదుగురికి రిమాండ్

**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన అల్లాడి రమేష్ (37), తండ్రి నరసయ్య, ముదిరాజ్ కులానికి చెందిన రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం కొలిపాక మధు (34), సూర అశోక్ (45), సూర రమేష్ (40), భూస నరేష్ (30), సురరాజు (39) అనేవారు రమేష్‌ను కుల బహిష్కరణకు గురిచేసి, అతని వద్ద రూ.50 వేల డిపాజిట్‌గా తీసుకున్నారు. అనంతరం ఆ డబ్బులను ఖర్చు చేసి, అతనిని దుర్భాషలతో దూషిస్తూ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి, నిందితులైన ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ తెలిపారు.

# విద్యార్థుల గెలుపు బావుటా.. గురుకులాల్లో ఇద్దరికీ సీట్లు

- తొలి ప్రయత్నంలోనే చరిత్ర సృష్టించిన నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.
- ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని హర్షం.




**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజా జ్యోతి )** నాయక్ పోడు కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో చరిత్ర సృష్టించారు. నేడు విడుదలైన గురుకుల సెట్–2026 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో పాపయ్యపేట గ్రామంలోని నాయక్ పోడు కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఎంపికయ్యారు.ఈ పాఠశాల చరిత్రలోనే మొదటిసారిగా ప్రవేశ పరీక్ష రాసిన ఇద్దరు విద్యార్థులు.. జెల్ల అంజలి, మేకల అభిరామ్.. ఇద్దరికీ సీట్లు రావడం విశేషం. గూడెం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రాణించి గురుకుల సీట్లు సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల ఈ విజయం తమ పాఠశాల ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, చిత్తశుద్ధితో కూడిన బోధనకు దక్కిన గౌరవమని ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు, మాకు సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.ఉపాధ్యాయురాలు జాటోత్ పద్మ తో కలిసి విద్యార్థులను తీర్చిదిద్దడం వల్లనే ఈ ఫలితం సాధ్యమైంది అని తెలిపారు.

# సీతారాముల కల్యాణానికి గణపురం సీఐ ఎస్ఐ కి ఆహ్వానం పత్రిక అందజేత




**గణపురం ప్రజాజ్యోతి మర్చి 24** గణపురం మండల కేంద్రంలో జరగబోయే శ్రీ పట్టాభి సీతారాముల కల్యాణానికి రావాలని గణపురం సిఐ గారిని ఎస్ఐ గారిని మర్యాద పూర్వకంగా ఆహ్వానించడం జరిగింది, కార్యక్రమంలో ఆలయ కమిటీ బండారి శంకర్, మాదాసు అర్జున్, మూల శ్రీనివాస్, బటిక స్వామి, బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, రామస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, వార్డ్ మెంబర్ గండం ఓధాకర్ తదితరులు పాల్గొన్నారు

# కొడకండ్ల అంగడి వేలం పూర్తి

**కొడకండ్ల, మార్చి 24 ( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని అంగడి వేలం పాటను సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి సూరి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసింది. దీనికి ప్రభుత్వం 2,44,200 లక్షల ను నిర్ణయించగా 2,49,200 లను వేలం పాట ద్వారా ఎండి. షెమిమ్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. గతం లో కంటే 18 వేల రూపాయలు ఎక్కువగా గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అంగడిలో కనీస సౌకర్యాలను మెరుగు పరుస్తామని అన్నారు. కార్యక్రమంలో జిపి కార్యదర్శి ఉడుత ఆంజనేయులు, వార్డ్ సభ్యులు వంశీ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గేట్ పరీక్ష లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన శ్రీ నారాయణ హై స్కూల్ పూర్వ విద్యార్థి చెరుకు రాహుల్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 24** గణపురం మండల కేంద్రం లోని శ్రీ నారాయణ హై స్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి చెరుకు రాహుల్ గేట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. 2018–19 విద్యా సంవత్సరంలో గణపురం శ్రీ నారాయణ హై స్కూల్లో విద్యనభ్యసించిన రాహుల్, తన కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం రాహుల్‌ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ, రాహుల్ సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని, ఇలాంటి ప్రతిభావంతుల్ని తయారు చేయడం విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే కరస్పాండెంట్ పోతుగంటి శశిధరాచారి మాట్లాడుతూ, క్రమశిక్షణ, కష్టపడి చదవడం వల్లే ఈ స్థాయి విజయాలు సాధ్యమవుతాయని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్‌ను అభినందించారు.ఈ సందర్భంగా చెరుకు రాహుల్ మాట్లాడుతూ, తన విజయానికి గురువుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని తెలిపాడు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సంకల్పం వ్యక్తం చేశాడు.

# పంచాయతీ కార్యదర్శి మాయా తీర్మానాలు!

- వార్డు సభ్యుడినే లెక్కచేయని వైనం..
- చెన్నారావుపేట మండలంలో కలకలం.




**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజాజ్యోతి)** గ్రామ ప్రజల సమస్యలు తీర్చాల్సిన పంచాయతీ కార్యాలయం అ క్రమాల కు అడ్డాగా మారుతోందా? ప్రజాప్రతినిధుల ఆమోదంతో సంబంధం లేకుండా కార్యదర్శి ఇ ష్టారాజ్యంగా వ్యవ హ రిస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు మండల కేంద్రంలోని పత్తినాయక్ తండ 5వ వార్డు సభ్యులు బానోతు రవీందర్.పత్తినాయక్ తండ గ్రామ పంచాయతీలో రోడ్ల సమస్యలపై పాలకవర్గం చేసిన తీర్మానాలను కార్యదర్శి తుంగలో తొక్కారని రవీందర్ ఆరోపించారు. అసలు తీర్మానాన్ని పక్కన పెట్టి, తనకు అనుకూలంగా ఉండేలా రికార్డులను మార్చి ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారని మండిపడ్డారు. దీనిపై వివరణ కోరితే..నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు అంటూ సదరు కార్యదర్శి దురుసుగా ప్రవర్తించడం మండలంలో చర్చనీయాంశమైందనీ తెలిపారు. నిబంధనల ప్రకారం జరగాల్సిన గ్రామ సభలను నిర్వహించకుండానే, ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, గ్రామాభివృద్ధి కుంటుపడుతోందని పేర్కొన్నారు.వార్డు సభ్యుడికే సమాచారం ఇవ్వని పరిస్థితి ఉంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపించాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు.

# వరంగల్ తూర్పు గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

- కళాశాలలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ లో ఉద్యోగాలు పొందిన విద్యార్థినిలు



**వరంగల్ సిటీ, మార్చి 24(ప్రజాజ్యోతి ):** నగరంలోని రంగశాయిపేట ఆర్టీఏ జంక్షన్ వద్ద గల వరంగల్ తూర్పు మహిళా గురుకుల మహిళా కాలేజీలో మంగళవారం నిర్మాన్ సంస్థ ఆధ్వర్యంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఇందులో హెచ్‌ఆర్హెచ్ నెక్స్ట్, స్నెదర్, మెడ్ ప్లస్, లెన్స్ కార్ట్, కార్స్ ఫిన్స్ టెక్, హేటిరో, బి పి ఓ సి మొదలగు వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 79 మందివిద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక వైస్ ప్రిన్సిపల్ డా. వి సునితలు విద్యార్థులను అభినందిస్తూ కళాశాల ప్లేస్ మేంట్ విభాగం అధ్యాపకులైన జి ప్రతిభ మరియు హారతిలు విద్యార్థుల పట్ల తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఇంటర్వ్యు అనుభవాన్ని ప్రత్యక్షంగా పొందామనీ మంచి కంపెనీలలో ఎన్నికయ్యామని ఇందుకు సహకరించిన నిర్మాణ్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ప్లేస్మెంట్లో ఇంపైన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

# అడవి పందిని వేటాడిన ముగ్గురిపై కేసు



**మంగపేట 24 మార్చి ప్రజాజ్యోతి:** వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో అటవీ శాఖ రేంజ్ అధికారి ఎమ్.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మంగపేట మండలం కమలాపురం హనుమాన్ గుడి సమీపంలోని శివారు అటవీ ప్రాంతంలో అడవి పందిని ఉచ్చులు పెట్టి వేటాడి చంపి గ్రామంలోకి విక్రయించడానికి తీసుకువస్తున్నారనే విశ్వసనీయ సమాచారం తెలియడంతో అటవీ సిబ్బంది అక్కడికి వెళ్ళగా బుడుసు లక్ష్మయ్య, వేముల తిరుపతి, నాగుల రాము అనే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని సమగ్ర విచారణ జరిపి, వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల గడువు పెంచాలి

- అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 24** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ కులస్తులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఈనెల 24 వరకు ఉన్నాయి కానీ దానికి సంబంధించి ఎస్సీ కులస్తులు అర్హులైన వారు కులం ఆదాయం సర్టిఫికెట్లు తప్పనిసరి కాబట్టి రెవెన్యూ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు అందక రాష్ట్ర జిల్లా మండల వ్యాప్తంగా ఎక్కువమంది తీసుకోలేదు అలాగే ఎస్సీ కులాల కు ఎక్కువ మంది ఉన్నందున అదనంగా యూనిట్లు పెంచాలని దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 24 వరకు ఉన్నందున దానిని భారత రాజ్యాంగ రచయిత ప్రపంచమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు పొడిగించి అర్హులైన ఎస్సీ కులస్తుల అందరికీ అలాగే అదనంగా యూనిట్లు పెంచి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో తిక్క సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ ర్యాలీ



**కొడకండ్ల, మార్చి 24 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా మంగళవారం కొడకండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన అవసరమని, ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నిర్మూలించవచ్చని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరికృష్ణ, భారతీ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామ్, పీహెచ్సి సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన 7 గురు ఎంపిపిఎస్ విద్యార్థులు



**కొడకండ్ల, మార్చి 24, (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ హరిజనవాడ కొడకండ్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష లో ప్రవేశం కొరకు 9 మంది విద్యార్థులు పరీక్ష రాయగా మొదటి ఫేజ్ లో 7 మంది విద్యార్థినులకు సీటు రావడం జరిగింది. ఇందులో మొత్తం 9 మంది విద్యార్థులు రాయగా 7 గురు బాలికలు 2 బాలురు ఉన్నారు. ఇందులో బాలికలందిరికి సీటు రావడం జరిగింది. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు తస్లీమా, రాజశేఖర్ లు ప్రత్యేకంగా గురుకుల తరగతులు నిర్వహించి బోధన చేయడం జరిగింది. 7 గురు విద్యార్థినిలు సీట్లు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు సీటు వచ్చిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

## రామ్ నర్సింహారెడ్డి భౌతికయానికి నివాళులు



**ఖానాపురం /మార్చి 24(ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం బుధరావు పేటకు చెందిన పగడాల రామ్ నర్సింహారెడ్డి భౌతికయానికి మంగళవారం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రెడ్డి నాగార్జున రెడ్డి, అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి తుక్కానిసుధీర్ రెడ్డి, కోశాధికారి కట్ట సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సామ వెంకటరెడ్డి, ప్రధాన సలహా దారు కుంచారపు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలి

- పెండింగ్ డీఎలు, పెన్షనర్స్ బెనిఫిట్స్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట టీపీటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన
- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి కి మెమోరాండం అందజేత




**వరంగల్ సిటీ, మార్చి 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి మూడు లక్షల 26 వేల కోట్ల బడ్జెట్లో కేవలం 26,674 కోట్లను విద్యారంగానికి కేటాయించి తీవ్ర నిరాశకు గురిచేసిందని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, జిల్లా అధ్యక్షులు ఊటుకూరు అశోక్ ,ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి లు అక్షేపించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పిఆర్సిని ప్రకటించి రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక బిల్లులను విడుదల చేయాలని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1965లో కొఠారి కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులను కేటాయించాలని సూచించిందని తెలంగాణ విద్యా కమిషన్ సైతం రాష్ట్ర బడ్జెట్లో కనీసంగా 18 శాతం నిధులను కేటాయించాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా విద్యారంగానికి మొండి చేయి చూయించిందని విమర్శించారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం వెంటనే నూతన పి ఆర్ సి ని ప్రకటించి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కేజీబీవీ స్కూల్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, కేజీబీవీ మోడల్ స్కూల్ సిబ్బందికి నగదు రహిత వైద్య పథకాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ద్వారా ముఖ్యమంత్రికి మెమొరండం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ ,జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, బెల్లంకొండ పూర్ణచందర్, మనుపాటి వెంకటేశ్వర్లు,పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి భోగేశ్వర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ రమేష్, పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షులు స. కుమారస్వామి,సోమేశ్వర్, పూర్వ ఉపాధ్యాయ సంపాదకులు బైరి స్వామి, మండల బాధ్యులు B. సురేష్, కృష్ణ, డోరం రమేష్, కోట ఉమేష్ రిటైర్డ్ ఉపాధ్యాయుల పకాయిల సాధన సమితి జిల్లా బాధ్యులు దేవదాసు, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భూమిలో సమాచారం లేకుండా డెలివరీ ఛానల్

- అధికారుల నిర్లక్ష్యంపై రైతు కనకయ్య వేదన"
- ముందస్తు సమాచారం లేకుండా రైతు భూమిలో డెలివరీ చాలాన్ నిర్మాణం
- 8 నెలలు గడిచినా సమస్యకు పరిష్కారం లేదు
- ఇంజనీరు నిర్లక్ష్య వైఖరిపై రైతు ఆవేదన
- ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి
- స్పందించని అధికారులు, దిక్కుతోచని రైతు పరిస్థితి



**తరిగొప్పుల మర్చి 24 ప్రజాజ్యోతి :** దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్–2 పనుల్లో భాగంగా చేపట్టిన సాగునీటి పైపులైన్ నిర్మాణం పలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన రైతు గుని గంటి కనకయ్యకు చెందిన సర్వే నంబర్ 889/1లో ఉన్న 1.30 గుంటల వ్యవసాయ భూమిలో, ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాటర్ డెలివరీ ఛానల్ ఏర్పాటు చేసినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఈ విషయంపై జివిఆర్ కంపెనీ ఇంజనీరు శ్రీనివాస్‌ను 2025 జూన్ నెలలో గ్రామస్థుల సమక్షంలో సంప్రదించగా, సమస్య పరిష్కారానికి 6 నెలల సమయం కావాలని చెప్పినట్లు కనకయ్య తెలిపారు. అయితే ఇప్పటికి 8 నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా ఫోన్ చేసినా స్పందించకుండా "నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

అప్పుల భారంతో హైదరాబాద్‌లో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్న కనకయ్య, తన భూమిని అమ్ముకొని జీవనం కొనసాగించాలని అనుకున్నా, భూమిలో వాటర్ డెలివరీ ఛానల్ ఏర్పాటు చేయడంతో కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని తెలిపాడు.

దీంతో తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటూ దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని, లేని పక్షంలో తన కుటుంబానికి ఆత్మహత్యే మార్గమని వేడుకుంటున్నాడు.

## సిద్ధార్థ విద్యార్థుల మేధో ప్రస్థానం

- ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ లో వెండి, బంగారు పతకాల పంట.



**చెన్నారావు పేట మార్చి 24 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ఓఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయిలో పతకాలు సాధించి సంచలనం సృష్టించారు.గత జనవరి 22న నిర్వహించిన ఇంటర్నేషనల్ కంప్యూటర్ సైన్స్ ఒలింపియాడ్ (ఐసిఎస్ఓ )పరీక్షలో పాఠశాల విద్యార్థి పి.శశాంక్ అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. కఠినమైన ప్రశ్నలతో కూడిన ఈ పోటీలో శశాంక్ జోనల్ స్థాయిలో 2వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఈ ఘనతకు గాను అతడికి 2,500 వందల నగదు బహుమతి, జోనల్ సిల్వర్ మెడల్ మరియు ప్రశంసా పత్రాలను నిర్వాహకులు అందజేశారు. అదేవిధంగా, ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఐఎంఓ )లో ఈ పాఠశాలకే చెందిన విద్యార్థిని ఉండ్రాతి ప్రగతి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. గణిత శాస్త్రంలో తనకున్న పట్టును నిరూపించుకుంటూ బంగారు పతకాన్ని ముద్దాడటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ విజేతలను అభినందిస్తూ పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు.విద్యార్థులు చిన్నతనం నుంచే ఇలాంటి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. శశాంక్, ప్రగతి సాధించిన విజయాలు తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్ రెడ్డి, ఎస్ఓఎఫ్ కో–ఆర్డినేటర్ మేడి రమేష్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో శిశువుకు ప్రాణ రక్షణ

- హై రిస్క్ గర్భధారణల్లో, అకాల శిశువులకు ప్రతి నిమిషం విలువైనదే
- 'గోల్డెన్ అవర్' కీలకం
- మెడికవర్ హాస్పిటల్స్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యుల వెల్లడి
- వరంగల్ జిల్లాకు దగ్గరగా హై రిస్క్ గర్భ ధారణలు, అకాల శిశు వులకు ప్రత్యేక వైద్యం



**వరంగల్ సిటీ, మార్చి 24 (ప్రజాజ్యోతి):** వరంగల్ వంటి జిల్లాల్లో హై రిస్క్ గర్భ ధారణలు మరియు అకాల ప్రసవాల సందర్భాల్లో సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపు తోందని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. మంగళవారం నగరంలోని హంటర్ రోడ్ లో గల మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరా బాద్ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ నీయో నేటాలజిస్ట్ డా. రవీందర్ రెడ్డి పరిగె మరియు పీడియాట్రిక్ సర్జన్ డా. మధు మోహన్ హై రిస్క్ తల్లులు, అకాల శిశువుల వైద్య నిర్వహణపై మీడి యాకు వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య గణాంకాల ప్రకారం, ప్రపం చంలో జరిగే అకాల ప్రసవాల్లో దాదాపు మూడవ వంతు భారత్‌లోనే జరుగుతున్నాయి. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు అకాలంగా జన్మిస్తుం డగా, వీరిలో చాలామందికి జన్మించిన తొలి గంటలోనే (గోల్డెన్ అవర్) ప్రత్యేక నీయోనేటల్ చికిత్స అవసరం అవుతోంది. అకాలంగా జన్మించిన శిశువుల జీవన శాతం మరియు వారి దీర్ఘకాలిక అభివృద్ధి ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు, సమయాను కూల నిర్ణయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు మరియు విభాగాల మధ్య సమన్వయంపై ఆధారపడి ఉంటా యని వైద్యులు తెలిపారు. 23–24 వారాల్లో జన్మించిన అత్యంత అకాల శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ మరియు నిరంతర పర్యవే క్షణ అత్యంత అవసరమని పేర్కొ న్నారు. హైదరాబాద్‌లోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో అత్యా ధునిక ఎన్ఐసీయూ సదుపాయాలు, 24 గంటల నీయోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ మద్దతు, ప్రత్యే కంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాక్ష్యాధారిత చికిత్సా విధా నాలు మరియు కఠినమైన ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యల ద్వారా అకాల శిశు వుల్లో మెరుగైన చికిత్సా ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. డా. రవీందర్ రెడ్డి పరిగె మాట్లాడుతూ, హై రిస్క్ గర్భధారణలు మరియు నవజాత శిశువుల సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన కేంద్రాలకు రిఫర్ చేస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. జిల్లా స్థాయిలో అవగాహన పెంపొందించడం ద్వారా చికిత్సలో ఆలస్యం నివారించవచ్చని తెలిపారు. డా. మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో లేదా జన్మిం చిన వెంటనే గుర్తించే జన్మతహా శస్త్రచి కిత్స అవసరమైన సమస్యలను ప్రసూతి నిపుణులు, నీయోనేటాలజిస్టులు మరియు పీడియాట్రిక్ సర్జన్ల మధ్య సమన్వయంతో సురక్షితంగా చికిత్స చేయవచ్చని చెప్పారు. డా. వరలక్ష్మీ మాట్లాడుతూ, అధిక ప్రమాద గర్భధా రణలను తొలిదశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. తీవ్ర మైన రక్తహీనత, గర్భకాల రక్తపోటు, గర్భకాల మధుమేహం, శిశువు ఎదు గుదల లోపం వంటి సమస్యలు ప్రసవా నికి ముందే సంకేతాలు చూపుతాయని ఆమె చెప్పారు. నియమిత గర్భకాల పరీక్షలు, సమయానికి అవసరమైన పరీక్షలు మరియు వైద్య నిపుణుల సమ న్వయం ద్వారా తల్లి–శిశువు సంక్లిష్టత లను తగ్గించి, అధిక ప్రమాద గర్భధార ణలలో కూడా సురక్షిత ప్రసవాలను సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా, మెడికవర్ వరంగల్ మరియు హైదరాబాద్‌లోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ మధ్య ఉన్న క్లినికల్ కోఆర్డినేషన్ వ్యవస్థను కూడా వైద్యులు వివరించారు. అవసర మైన సందర్భాల్లో తల్లి మరియు శిశు వుకు ముందస్తు స్థిరీకరణ, వైద్య మార్గనిర్దేశం మరియు సురక్షిత బదిలీ ప్రక్రియ అమలులో ఉందని తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ మంచాల సురేష్ మృతి

- పోలీసు శాఖ నివాళులు




**వరంగల్ సిటీ, మార్చి 24(ప్రజాజ్యోతి):** నగరంలోని ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మంచాల సురేష్ అనా రోగ్య కారణాలతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మృతి ప ట్ల పోలీసు శాఖలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నగర పో లీస్ కమిషనర్ (సీపీ) ఆదేశాల మేరకు, సురేష్ గారి దహన సంస్కారాల ని మిత్తం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజే యాలని సూచించారు. ఆ మేరకు సంబంధిత అధికారులు సురేష్ కుటుంబా నికి రూ.30 వేల నగదును అందజేశారు. అనంతరం ఇంతజార్ గంజ్ పీఎస్ సి బ్బంది సురేష్ భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మ రించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ పై బీఆర్ఎస్ విమర్శలు

- ప్రజారంజకమైన బడ్జెట్ ను విమర్శించడం సరికాదు
- సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- 200 కోట్ల వ్యయంతో పాలకుర్తిలో అభివృద్ధి పను లకు శ్రీకారం చుట్టిన
- ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి మార్చి 24 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదు లకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదు ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు.ప్రజా రంజకమైన బడ్జెట్ ను విమర్శించడం సరికాదు. రాబోయే ఎన్నికలలో గెలిచే పరిస్థితి లేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. 40 ఏండ్ల రాజకీయ అనుభవం అనీ చెప్పుకునే దయాకర్ రావును కాదని పాలకుర్తి ప్రజలు సేవా దృక్పథం ఉన్న ఝాన్సీ రేడ్డి కుటుంబాన్ని అద రించారు అన్నారు.దయాకర్ రావు పదేండ్ల విధ్వంస పాలన నుండి నియోజక వర్గం ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి పాలన లో వికాసం వైపు పయనిస్తుంది అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ప్రజలలో విశేష స్పందన వస్తుంది అన్నారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు అని తెలిపారు.పాలకుర్తి ఇంటి గ్రేటెడ్ స్కూల్,మరియు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం .ప్రజల జీవన స్థితిని పెంచేలా తెలంగాణ బడ్జెట్ – 2026–27బడ్జెట్ లో విద్య,వైద్యం, వ్యవ సాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీసీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది,బీసీ లకు 42% రిజర్వేషన్ల బిల్లును చట్ట సభల్లో ఆమోదించారు,కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తూ ఢిల్లీలో కూడా నిరసన తెలియ జెస్తుంది బీసీల సంక్షేమానికి ఎప్పుడు నోరూమేధపని బీఆర్ఎస్ పార్టీ నాయ కులు,ఈ రోజు బీసీల సంక్షేమం గురించి మాట్లాడడం విడురంగా ఉంద న్నారు.కోటీ 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత బీమా ప్రభుత్వ ఉద్యో గులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్ర మంలో రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర–బిక్షపతి,మండల ముఖ్య నాయకులు టీఎం కృష్ణామాచర్యులు,రెంటలా గోవర్ధన్ రేడ్డి,ఊళ్ళేంగుల యాదగిరి,మండల బీసీ నాయకుడు ఎనగందుల మురళీ పేరుకేడు గ్రామ సర్పంచ్ తీగల సాయిలు, మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మేర కళ్యాణ్ గౌడ్ రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,, ఏస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ కందికట్ల రాజయ్య, మండల పార్టీ నాయకులు పాల్వంచకోటేశ్వర రావు,గుగులోత్ యాకుబ్ మండల ఏస్సి సేల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య జేతురం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్,కంది రవీందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల భద్రతపై దృష్టి.. పర్వతగిరిలో సైబర్ అవగాహన కార్యక్రమం

- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన.. కలెక్టర్ సూచనలు
- పీఎం శ్రీ పాఠశాలలో సైబర్ సెక్యూరిటీపై చైతన్యం
- ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు.. విద్యార్థులకు కీలక సూచనలు
- పిల్లల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమం.. పోస్టర్ల విడుదల



**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలకేంద్రం పీఎం శ్రీ తెలం గాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలికలు) పాఠ శాలలో పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతిప్రాణాళిక 99 రోజుల కార్యాచ రణ ప్రణాళికలో భాగంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ సెక్యూరి టీపై జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరమని, ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచా రాన్ని రక్షించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్లను అధికారికంగా విడుదల చేశారు. పోస్టర్ల ద్వారా విద్యార్థులకు సైబర్ భద్రతపై కీలక సందేశాలను చేరవేశారు. కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, డీఏసీడీవో భాగ్యలక్ష్మి , డీటీడబ్ల్యూ నారాయణరెడ్డి, డీఎంవో రమేష్, శ్రీనివాస్, డీహెచ్‌వో, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయకుమార్, ఏఎస్‌సీ వేణుగోపాల్, డీఈవో కార్యాలయ అధికారులు, సైబర్ క్రైమ్ విభాగం అధికారులు, ఉమా మేడమ్, శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి శంకర్ నాయక్, ఎంపీడీవో పర్వతగిరి, చీదూరు శంకర్, సర్పంచ్ శంకర్, ఈఎస్ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో జాగ్రత్తలు పాటించడం, అపరిచితులతో సంభాషణను నివారిం చడం, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించారు. అలాగే, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పెద్దలకు తెలియజేయాలని, అవసరమైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098లను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చైల్డ్ సేఫ్టీ,సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

**పర్వతగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం సోమారం గ్రామంలోని (టిజిటిడబ్ల్యూయుఆర్జెసి) తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో చైల్డ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రవీణ్ మాట్లాడుతూ, విద్యార్థులు సోషల్ మీడి యాలో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాలు, ఫేక్ అకౌంట్లు, ఆన్ లైన్ వేధింపులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే చిన్నారుల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని, పలు




సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు జరిమాన



**చిట్యాల ( ప్రజా జ్యోతి)మార్చి 24,** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల రమేష్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో ఆల్కహాల్ రీడింగ్ 550 ఎం జి /100ఎం ల్ గా నమోదు కాగా నిందితుడిని మంగళవారం కోర్టులో న్యాయమూర్తి నిందితుడికి 2 రోజుల సాధారణ జైలు శిక్ష తో పాటు రూ. 2,100 నగదు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.

## బాల బాలలల భద్రత మన అందరి బాధ్యత



**గోవిందరావుపేట /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలకేంద్రంలో మంగళవారం జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఇంచార్జి ఎంపిడిఓ మమత అధ్యక్షతగా మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కమిటీ సభ్యులంతా హాజరై పిల్లల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇంచార్జి ఎంపిడిఓ మమత మాట్లాడుతూ.. పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తే సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు. అందుకోసం ప్రతి నెల విసి పిసి సమావేశాలు నిర్వహించాలని,పిల్లలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు తెలుపాలని సూచించారు.అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్,112 నంబర్లకు ఫోన్ చేస్తే పిల్లల సమస్యలు పరిష్కారమవుతాయని,ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్,చైల్డ్ లేబర్, బడి మానేసిన పిల్లలు వంటి సమస్యలపై చర్చించి,ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోవిందరావుపేట మండలం లోని 18 గ్రామపంచాయతీ లలో ఇప్పటికే 10 గ్రామ పంచాయతీలు విసిపిసి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ,ఎస్ఐ నాగరాజు,ఎం ఈఓ దివాకర్,సూపర్వైజర్లు, డిసిపియు నుండి జ్యోతి, చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్,ప్రథమ్ ఎన్జీఓ నుండి అనిల్,కిశోర బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పనుల నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదు

- **ఖాదర్ పేటలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన.**



**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఖాదర్ పేట గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపీడీవో, ఏపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు.

- **- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని ములుగు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. మంగళవారం ములుగు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం,క్షయ వ్యాధి -ముక్తుభారత్ రెండవ విడత ప్రారంభకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ డి ఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ వరకు కొనసాగింది. అనంతరం సమావేశం డిఎం హెచ్ఓ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అవును టిబినీ మనం అందరం అంతం చేయవచ్చు అనే ఈ సంవత్సరం-అనే నినాదంతో ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ,వ్యాధిని అరికట్టే చర్యలు,వ్యాధి చికిత్స పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులును ఆదేశించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధులు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు సమాజంలోని ప్రతి ఒక్కరు తమవిధిగా ముందుకు వచ్చి,క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాలుపంచుకున్నప్పుడే క్షయ రహిత జిల్లాగా ములుగు జిల్లా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ.. టీబి వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుందని,టిబి వ్యాధి గ్రస్తుల నుండి వారు మాట్లాడినప్పుడు లేదా దగ్గినప్పుడు తుంపర్లు గాలి ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు.నేటి నుండి టీబి ముక్తు భారత్ కార్యక్రమ రెండవ విడత వంద రోజుల కార్యక్రమం ప్రారంభిస్తున్నామని,ఈ కార్యక్రమంలో 14 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన 20 గ్రామాలలో మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా అందరికీ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. దానితోపాటు అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్ పరీక్షలు సైతం చేస్తామని, నిర్ధారణ అయినా రోగులకు వెంటనే టీబి చికిత్సను మొదలు పెడతామని,దీని ద్వారా టిబి వ్యాప్తి అరికట్టవచ్చని వివరించారు.రెండు వారాల నుండి జ్వరము దగ్గు బరువు తగ్గడం ఇలాంటి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెమడను సిబి నాట్ పరీక్షలు నిర్వహిస్తామని దీని ద్వారా వ్యాధి నిర్ధారణ అవుతుందని,జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ నాగ అనీష్, మాస్ మీడియా అధికారి సంపత్,ప్రోగ్రామ్స్ డిపిహెచ్ ఎం శకుంతల,మానిటరింగ్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, సురేష్ బాబు,సూపర్వైజర్స్ నిర్మల, మేరీ, దేవమ్మ,జిల్లా టిబి ప్రోగ్రాం సిబ్బంది రమేష్, రాజు,చందు,ఆరోగ్య కార్య కర్తలు ఉమ,భాస్కర్,రవి, రాజన్న, హరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- **యువత పోరాటాల ద్వారా అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి.**
- **కేంద్ర ప్రభుత్వం కులమత విద్వేషాలను రెచ్చగొడుతుంది.**
- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు.**



**చెన్నారావుపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)** దేశంలో మోడీ ప్రభుత్వ మతోన్మాద ఫాసిజానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం కోనాపురంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ లౌకిక వ్యవస్థకు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. అమెరికా ఆంక్షలకు తలొగ్గి దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థి, యువత పోరాటాల ద్వారా అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు బుర్రి కుమారస్వామి,పైసా కుమార్, చెరుపెల్లి సాంబయ్య, చిరుపూరు రమేష్, వంశీ, అక్షయ్, జగన్, అజయ్, రంజిత్, రవి హర్షవర్ధన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంపై కలెక్టర్ అసంతృప్తి

- **పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలి**
- **విద్యాశాఖ అధికారులను ఆదేశం**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**మహా ముత్తారం,మార్చి 24. ప్రజాజ్యోతి** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అపరిశుభ్రతగా ఉంటే పరిసరాల్లోకి విష జంతువులు వచ్చే అవకాశం ఉన్నందున, విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశుభ్రంగా మార్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేపట్టిన పారిశుద్ధ్య పనుల ఫోటోలను తనకు పంపించాలని సూచించారు.అదనంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ పచ్చదనం పెంచాలని సూచించారు.ఈసందర్భంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు మరియు విద్యుత్ పనులను వెంటనే ప్రారంభించి, బుధవారం నుండి పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మంచినీటి సరఫరా విషయమై మిషన్ భగీరథ అధికారులు పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ అనంతరం జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్... ఎలా ఉన్నారు? ఇప్పటి వరకు ఎన్ని పరీక్షలు వ్రాసారు? ఎలా వ్రాసారు? ఇంకా ఎన్ని పరీక్షలు మిగిలి ఉన్నాయి?" అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య వ్యవసాయ రంగాల అభివృద్ధికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సేవలు భేష్






- --జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మహాముత్తారం,మార్చి 24. ప్రజా జ్యోతి** జిల్లాలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మహా ముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్మార్ట్ తరగతి గదులు, ఆధునికీకరించిన మరుగు దొడ్లు, ఎంఆర్‌సి భవనం మరియు చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆట పరికరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అవగాహన కల్పించేందుకు హెచ్ డి ఎఫ్ సి ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలను హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులు ద్వారా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని సూచించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, హెచ్‌డిఎఫ్‌సి జోనల్ మేనేజర్ రుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి బాబూరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. కుమారస్వామి, తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడిఓ.ప్రకాష్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, హెచ్‌డిఎఫ్‌సి ఏరియా మేనేజర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు



**మహాముత్తారం, మార్చి24. ప్రజాజ్యోతి** మహాముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు మహాముత్తారంలోని పలు సమస్యల గూర్చి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలోని దొబ్బలపాడు గ్రామంలో చేతి బోరు పని చేయకపోవడం వలన ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తక్షణమే వారికి బోరు మంజూరు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కలెక్టర్ చొరవ తీసుకొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి 25 వేల విరాళం మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం మార్చ్ 24 (ప్రజాజ్యోతి ):** – మండలంలొ నీ సిరిపురం గ్రామ కనకదుర్గమాత దేవాలయం అభివృద్ధి పనుల గాను విరాళం అందజేయాలని హైదరాబాద్ లోని తన వ్యక్తిగత నివాసంలోకాంగ్రెస్ పార్టీ యువనాయకులు మాజి జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ చిటకోరు సంపంత్ ఆలయ అభివృద్ధి పనులకు విరాళం అందజేయాలని కోరారు తమవంతుగా 25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిటకోరు సంపత్ పాక్స్ మాజీ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, జీడికల్ దేవస్థానం మాజీ చైర్మన్ మధు , బీరయ్య, బర్ల కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు

## జనగణనలో తప్పులు దొర్లకుండా చూడాలి

- జనాభా లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (ప్రజాజ్యోతి ):** జనగణన – 2027 ఫేస్ – 1 గృహాల జాబితా, గృహ గణన (హెచ్ ఎల్ ఓ ) నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు, జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం, ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, నూతనంగా ఎంపికైన వారికి జనగణనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని, జనగణన నిబంధనలపై పూర్తి అవగాహనతో తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీపీఓ చినకోట్యా నాయక్, జెడి హైదరాబాద్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దారుగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డిను శాలువాతో సత్కరించిన రేషన్ డీలర్స్



**రాయపర్తి మార్చి 24 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ రెడ్డి తాహసిల్దార్ గా పదోన్నతి పొంది కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాయపర్తి మండలంలోని రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్ తో పాటు పలువురు డీలర్లు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ చంద్రమోహన్, రేషన్ డీలర్లు మత్తగజం పంచాక్షరి, నాగపురి యశోద సోమయ్య, ఎనగందుల ఏకాంతం పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ నుండి 100% సబ్సిడీ పైన ఐదు రకాల కూరగాయ విత్తనాల పంపిణీ

- -మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్





**నర్సంపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)** నర్సంపేట గురిజాల రైతు వేదికలో, ఉద్యానవన శాఖ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నర్సంపేట పాలాయి శ్రీనివాస్ చేతుల మీదుగా సర్పంచ్ బండారి చందర్ రావు ఆధ్వర్యంలో పలువురు రైతులకు 100% సబ్సిడీ పైన ఐదు రకాల కూరగాయల విత్తనాలు( టమాట, పచ్చిమిర్చి, బెండ, తోటకూర, పాలకూర ) ఉన్న , కూరగాయల విత్తనాల కిట్లను అందించడం జరిగింది. పాలాయి శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించుట ప్రోత్సహించుట కొరకు, ఉచితంగా కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుంది. ఇట్టి సదవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకొని, ప్రత్యామ్నాయ, సుస్థిర వ్యవసాయాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, గురిజాల వ్యవసాయ విస్తరణ అధికారి ఉప సర్పంచ్ కారు సారయ్య, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి ,రైతులు రాజేందర్,రమేష్ , బిక్షపతి,బండారి వెంకన్న,నాదెపు సారంగపాణి తదితరలు పాల్గొన్నారు..

## గవిచర్ల గ్రామ అభివృద్దే నా లక్ష్యం..!

- ఎన్ఆర్ఈజీఎస్ రూ.5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ బాషీపాక సదయ్య



**సంగెం,మార్చి24(ప్రజాజ్యోతి):**మండలంలోని గవిచర్ల గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు వేల్పుల స్వామి ఇంటి వెనక నుండి వేల్పుల నాగరాజు ఇంటి వరకు, వేల్పుల సారయ్య ఇంటి వద్ద నుండి గూడ సుదర్శన్ ఇంటి వరకు,మూలం సురేందర్ ఇంటి వద్ద నుండి చిర్ర కుమార్ ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షలతో గ్రామా సర్పంచ్ బాషీపాక సదయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి,నాయకుడు అచ్చ నాగరాజు,మాజీ సర్పంచ్ పత్తిపాక రమేష్,వార్డ్ మెంబర్స్ భాషపాక అశోక్ వెల్దండ రాధిక భాస్కర్ ముప్పు రాధిక రమేష్ యారా పూజా రఘు సీనియర్ నాయకులు కడారి రాములు మరియు హరికృష్ణ గణేష్,సోషల్ మీడియా కన్వీనర్ మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ సిటీ, మార్చి 24(ప్రజాజ్యోతి):**క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ / బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం నగర పరిధిలోని 54 వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపం లో కలెక్టర్ / కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పన్నుల వసూళ్ల విధానాన్ని పరిశీలించి సూచనలు చేస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు దశకు చేరుకుంటున్న ప్రస్తుత తరుణంలో పన్నుల లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం నగరం లోని ప్రతి గృహానికి వెళ్లి ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లను చేపట్టాలని అన్నారు. అనంతరం గృహ వినియోగదారుడు చెల్లించిన పన్ను సంబంధ రసీదును కలెక్టర్ చెల్లింపుదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరేష్ వార్డు ఆఫీసర్ జెస్సీ ప్రియదర్శిని బిల్ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహణ

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 24 ( ప్రజాజ్యోతి ):** ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం లోని నెహ్రూ పార్క్ నుండి బస్ స్టాండ్ ఎక్స్ రోడ్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లికార్జునరావు జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో ప్రజల అవగాహన అత్యంత ముఖ్యమని, ప్రారంభ దశలోనే గుర్తింపు మరియు పూర్తి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ మరియు చికిత్స సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్షయవ్యాధి పట్ల చైతన్యం పెంపొందించి, సమయానికి వైద్య సేవలు పొందేలా ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ ర్యాలీలో డా అశోక్ కుమార్, టీబీ ప్రోగ్రాం ఆఫసర్, డా శ్రీ హర్ష, డా శ్యామ్ కుమార్, డా కమల్ హస్సన్, డెమో ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని క్షయవ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు మరియు చికిత్సపై అవగాహన కల్పించారు.

# తెల్లరేషన్ కార్డు కలిగిన యజమానికి రూ.5లక్షల జీవిత భీమా

- అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు
- పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబ యజమానికి రూ.5 లక్షల రూపాయల జీవిత భీమా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు.ఈమేరకు ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యంగ పరిరక్షణసమితిఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వానికి,సిఎం రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు,పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కకు, ఎంపీ పోరిక బలరాం నాయక్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలోని యజమానికి రూ.5 లక్షల రూపాయల జీవిత భీమా పథకం అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ ఎప్పడు పేదలకు అండగా ఉంటుందని, ఇలాంటి గొప్ప పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సిఎం రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు,మంత్రులు సీతక్కకు,ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ఎంపీ పోరిక బలరాం నాయక్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ,కో కన్వీనర్ అల్వాల రాజుకుమార్,మట్టెవాడ తిరుపతి,మాదారపు రాజు, బొమ్మకంటి రమేష్ వర్మ, కాడపాక శ్యాం మాదిగ, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యు లు, కాంగ్రెస్నాయకులు, వివిధ శాఖల డైరెక్టర్లు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం గ్రామంలో అన్నల పై తమ్ముడి కక్షసాధింపు..

- పచ్చని పంట నాశనం..!





**సంగెం,మార్చి24(ప్రజాజ్యోతి ):**వ్యక్తిగత కక్షలతో తన సొంత అన్నల ఎదుగుదలను ఓర్వలేక,కష్టపడి సాగు చేసిన పంట పై గడ్డిమందు పిచికారీ చేసి నాశనం చేసిన అమానుష ఘటన మండలంలోని ముమ్మిడివరం గ్రామంలో చోటుచేసుకుంది.ఈ విషయం పై బాధితులు మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్క శ్రీనివాస్ లక్క నగేష్ మాట్లాడుతూ..మా తమ్ముడు అయిన లక్క సుధాకర్ మేము వేసుకున్నటువంటి పంట చేను పై గడ్డి మందు కొట్టి పంట నాశనం చేసినాడని,లక్క సుధాకర్ స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడని,అతనిపైన చర్యలు తీసుకోవాలని అన్నారు మేము నలుగురం అన్నదమ్ములమని పెద్దాయన పేరు లక్క రమేష్,రెండో వ్యక్తి లక్క శ్రీనివాస్,మూడో వ్యక్తి లక్క నగేష్,నాలుగో వ్యక్తి లక్క సుధాకర్.మా నాన్న పేరు లక్క సాయిలు మా నాన్న చనిపోకముందు మస్కూరిగా పనిచేసేవాడు.నాన్న చనిపోయిన తర్వాత ఈ ఎలతనం ఎవరికి రావాలి ఎవరు చేయాలి,అని మేము నలుగురు అన్నదమ్ములం పోటీపడినాము.దీనికి నలుగురం ఒక ఒప్పందానికి వచ్చి,మన కుటుంబ సభ్యుల సమక్షంలో పెద్దమనుషులను తీసుకొని వచ్చి సమస్య పరిష్కారం చేసుకుంటామని ఒప్పుకొని ముగ్గురు పెద్ద మనుషులు బోనాల మల్లయ్య, మడత స్వామి,మడత కేశవులు వారి సమక్షంలో సమస్య పరిష్కరించుకున్నాము.నలుగురి అన్నదమ్ముల పేరు మీద చీటీలు వేసుకొని ఎవరి పేరు వస్తే వారు పాలి వాళ్ళ ఖర్చులు చూసుకొని మా ముగ్గురి అన్నదమ్ములకు తల ఎనిమిది గంటల భూమి ఇవ్వాలని పెద్దమనుషులు తీర్మానం చేసుకొని వస్తే అందుకు మీ అందరం ఒప్పుకొని చీటీలు తీసుకోగా మా తమ్ముడు అగు లక్క సుధాకర్ కు చీటీ వచ్చింది.ఒప్పందం ప్రకారం మా తమ్మునికి ఉద్యోగం రావడానికి మేమందరం అఫీడబిట్ పై సంతకం చేసి అతనికి ఉద్యోగం వచ్చేలా ఒప్పుకున్నాము తర్వాత మాకు ఒప్పందం ప్రకారం తల ఎనిమిది గంటల భూమిని 2015వ సంవత్సరంలో మాకు అతని పేరు మీద ఉన్న భూమిని అప్పగించగా అప్పటినుండి మేము దాన్ని సాగు చేసుకుంటూ వచ్చాము.2024 సంవత్సరంలో మేము భూమిని చదును చేసుకుంటున్నాము దాన్ని మా పేరు మీదికి మార్చమని మా తమ్ముడు ఆగు లక్క సుధాకర్ ను అడుగగా మీకు భూమి ఇవ్వను డబ్బులే ఇస్తాను మీ దిక్కున చోట చెప్పుకోండి నాకు ఎమ్మార్వో తెలుసు ఆర్డిఓ తెలుసు కలెక్టర్ తెలుసు నన్ను ఎవరూ ఏమీ చేయలేరు నా ఉద్యోగాన్ని ఎవరు తీపించలేరు అని అప్పటి నుండి పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగేలా మమ్మల్ని నానా ఇబ్బందులకు గురి చేస్తూ మాపై కేసులు పెడుతూ ఆనందంగా ఉద్యోగాన్ని అనుభవిస్తున్నాడు.సమస్య పరిష్కారం కొరకు 2025 నవంబర్ నెలలో తాసిల్దార్ కు ఫిర్యాదు ఇవ్వగా అతను పెద్దమనుషుల సమక్షంలో సమస్య పరిష్కరించుకొమ్మని లేనిపక్షంలో సుధాకర్ పై చర్యలు తీసుకుంటానని మాకు హామీ ఇవ్వగా మేము పెద్ద మనుషులను సంప్రదించగా పంచాయితీ 2026 ఫిబ్రవరి నెలలో కూర్చొని మాట్లాడుకోగా అక్కడికి వచ్చిన పెద్దమనుషులు సాక్షులను విచారించగా సుధాకర్ గతంలో వారి అన్నదమ్ములకు తల ఎనిమిగుంటలు భూమి ఇచ్చినట్లుగా అప్పుడు భూమి ఇస్తానని ఒప్పుకున్నది వాస్తవమే కానీ ఇప్పుడు నేను భూమి ఇవ్వను భూమికి బదులు డబ్బులు ఇస్తానని వెళ్లిపోయాడు.మేము రైతులమని హేళనగా హేళన చేస్తూ ఉద్యోగాన్ని ఆస్వాదిస్తూ మమ్ముల ఖర్చుల పాలు చేస్తూ మేము వేసుకున్న పంటను నాశనం చేసి దర్జాగా తిరుగుతున్నాడని వాపోయారు.ఉద్యోగం ఉందని అహంతో రైతులమైన మమ్మల్ని భూమి ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.ఇది రైతులందరూ,అధికారులు గుర్తించి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న,మా పంట నాశనం చేసిన లక్క సుధాకర్ పై కఠినమైన,చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు ఇచ్చినటువంటి పొలాన్ని మాకు ఇప్పించి పంట నష్టం పరిహారాన్ని ఇప్పియాలని మాకు న్యాయం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా మీడియా పరంగా మేము చేతులెత్తి నమస్కారం చేస్తున్నామని కన్నీటి పర్యంతమయ్యారు